

www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

## తెలంగాణ దిక్సూచి

గురువారం | 16 | అక్టోబర్ | 2025 | పేజీలు: 08


# కాంతమ్మ మాతృ యజ్ఞం

### కాంతమ్మ చిత్రపటానికి రేవంత్ నివాళులు

### ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని పరామర్శించిన రేవంత్



**వరంగల్, అక్షిత బ్యూరో:** రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని బుధవారం పరామర్శించారు. దొంతి మాధవరెడ్డి మాతృమూర్తి దొంతి కాంతమ్మ ఇటీవల మరణించగా కాజీపేట ప్రశాంత్ నగర్ సమీపంలోని పిజిఆర్ గార్డెన్‌లో బుధవారం మాతృ యజ్ఞం కార్యక్రమాన్ని నిర్వహించగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర రెవెన్యూ ..మిగతా 2లో



# ధాన్యం దిగుబడిలో ఆల్ టైం రికార్డ్

### 148.3 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి !!

### ధాన్యం కొనుగోలులో ఇబ్బందులు తలెత్తొద్దు

### మంత్రి ఉత్తమ్ ఆదేశం

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :** ఈ ఖరీఫ్ ధాన్యం కొనుగోలులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం రాష్ట్ర పౌర సరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ ..మిగతా 2లో



# అక్రిడిటేషన్ పాలసీ కొలిక్కి

### జర్నలిస్టుల సంక్షేమానికి కృషి

### మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి





**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :** అక్రిడిటేషన్ పాలసీ కొలిక్కి వచ్చిందని, త్వరలోనే కొత్త అక్రిడిటేషన్ కార్డులు జారీ చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ..మిగతా 2లో

# పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలి

### నిబంధనలకు మేరకు గనులు క్వారీలకు అనుమతి

### జిల్లా కలెక్టర్ హనుమంతరావు



**యాదాద్రి భువనగిరి/ అక్షిత ప్రతినిధి :** గనులు, క్వారీల మంజూరీకై పర్యావరణ అనుమతులు మంజూరు చేయడానికి రాష్ట్రస్థాయి పర్యావరణ ప్రభావ ..మిగతా 2లో



# పశు సంతతిని సంరక్షించుకుందాం

### గాలి కుంటు నివారణకు టీకాలు

### రైతుల సేవల్లో పశుసంవర్ధక శాఖ

### ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** నల్లగొండ జిల్లా పశువైద్య, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యం లో బుధవారం మిర్యాలగూడ మండలం యాద్గారుపల్లి పశు వైద్య శాల ఆవరణలో నిర్వహించిన గాలికుంటు వ్యాధి ..మిగతా 2లో

## అక్రిడిటేషన్ పాలసీ కొలిక్కి

**మొదటి పేజీ తరువాయి...**

ప్రజా ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తుందన్నారు. పాత్రికేయుల కోసం ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ కార్యక్రమాలు అర్హులైన జర్నలిస్టులకు అందేలా విధి విధానాలను రూపొందిస్తున్నామని తెలిపారు. బుధవారం నాడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సచివాలయంలో మీడియా అకాడమీ ఛైర్మన్ కె.శ్రీనివాసరెడ్డి, సమాచార పౌరసంబంధాల శాఖ కమీషనర్ సిహెచ్. ప్రియాంక, సిపిఆర్‌వో మల్సూర్ తో కలిసి అక్రిడిటేషన్ పాలసీపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అర్హులైన జర్నలిస్టుల గౌరవాన్ని కాపాడే విధంగా శాస్త్రీయ పద్ధతిలో అక్రిడిటేషన్ పాలసీ ఉండాలని అధికారులను ఆదేశించారు. వీలైనంత త్వరగా అక్రిడిటేషన్ కార్డులను జారీ చేయడానికి ఈనెల చివరినాటికి పాలసీ విధివిధానాలను కొలిక్కి తీసుకురావాలని ఆదేశించారు.

## పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలి

**మొదటి పేజీ తరువాయి...**

అధ్యయన సంస్థ (సియా)కి అత్యంతవశ్యకమైన జిల్లా సర్వే నివేదిక సంకలన కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ హనుమంతరావు అధ్యక్షతన బుధవారం కలెక్టరేట్లో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సర్వే నివేదిక సంకలన కమిటీ సభ్యులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువు లోగా సంబంధిత శాఖలు నిర్దేశిత సమాచారాన్ని ఇవ్వాల్సిందిగా కలెక్టర్ ఆదేశించారు. జిల్లాకు సంబంధించిన సాధారణ సమాచారం భూ వినియోగం వివరాలను రెవెన్యూ శాఖ జిల్లాలోని గనులు-క్వారీలు, ఖనిజ నిలువలు, గడిచిన మూడేళ్లలో ఖనిజాదాయం వివరాలను గనులు భూగర్భ శాఖ జిల్లాలోని ఇసుక వనరులు, ఇసుక రవాణాకు సంబంధించిన సమాచారాన్ని తెలంగాణ ఖనిజాభివృద్ధి సంస్థ ఇసుక లభ్యతను భూగర్భ జల శాఖ, అడవులు, పర్యావరణ సున్నిత ప్రాంతాల వివరాలు : అటవీ శాఖ : నదులు, వాగులు, ప్రవాహాలు, వాటి వర్గీకరణ, పూడిక తీత ప్రాంతాల వివరాలను నీటి పారుదల శాఖ, జనాభా లెక్కలు, ఇతర గణాంకాలను ప్రణాళిక శాఖలు సమర్పించాల్సిందిగా జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జిల్లా గనుల శాఖ సహాయ సంచాలకులు డా జి.విజయకుమార్ మాట్లాడుతూ జిల్లా సర్వే నివేదిక రూపకల్పన ఉద్దేశ్యాన్ని, ఆవశ్యకతను వివరించారు. ఈ నివేదిక రాష్ట్ర స్థాయి పర్యావరణ ప్రభావ అధ్యయనానికి రిఫరెన్స్ మాన్యువల్‌గా ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పశు సంతతిని సంరక్షించుకుందాం

**మొదటి పేజీ తరువాయి...**

నివారణ టీకాల కార్యక్రమాన్ని మిర్యాలగూడ నియోజకవర్గ శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ప్రారంభించగా ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ టీకా వేసి పశువుకు గుర్తింపు ట్యాగ్ వేశారు. ఈ సందర్భంగా నెల రోజుల పాటు కొనసాగే గాలి కుంటు నివారణ కార్యక్రమ గోడపత్రిక, కరపత్రికలను జిల్లా పశు వైద్య, పశు సంవర్ధక అధికారి డాక్టర్ జీవీ రమేష్ అందించగా ఎమ్మెల్యే ఎమ్మెల్సీ వాటిని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పశు సంవర్ధక శాఖ సిబ్బంది చిత్తశుద్ధి తో తమ విధులను నిర్వర్తిస్తూ రైతులను చైతన్య పరచాలని కోరారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ పశు సంవర్ధక శాఖ సిబ్బందికి సహకరించి అందరూ తమ పశువులకు తప్పని సరిగా గాలి కుంటు నివారణ టీకాలు వేయించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ ఎమ్మెల్సీ శంకర్ యాద్గార్‌పల్లి పశువైద్యశాల ఆవరణ లో మొక్కలు నాటారు. జిల్లా పశు వైద్య, పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ జీవీ.రమేష్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి ప్రాంతంలో ఉన్న ప్రతీ పశువుకు టీకాలు చేసేలా చర్యలు తీసుకుంటున్నామని గాలికుంటు వ్యాధి పూర్తి నివారణకు తగిన చర్యలు చేపట్టడం జరుగుతుందని ఇందుకు రైతులు సహకరించాలని, కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గాయం ఉపేందర్ రెడ్డి, యాద్గార్ పల్లి, కాల్వపల్లి మాజీ ఎంపీటీసీలు అప్పనబోయిన వెంకటయ్య, తలకొప్పుల సైదులు, మాజీ సర్పంచ్ జంగిలి లింగయ్య, మాజీ వార్డు మెంబర్లు జిట్టబోయిన వెంకన్న, నాగిరెడ్డి, వెంకటరెడ్డి అనేక మంది రైతులు, పశు వైద్య శాఖ నిడమనూరు, మిర్యాలగూడ సహాయ సంచాలకులు డాక్టర్ జె. వెంకట్ రెడ్డి, డాక్టర్ ఎం.శంకర్ రావు, తుంగపాడు, ఆలగడప, దామరచర్ల, త్రిపురారం పశువైద్యధికారులు డాక్టర్ సిహెచ్.జ్ఞానేశ్వర్ ప్రసాద్, డాక్టర్ ఎన్.దుర్గరమాదేవి డాక్టర్ ఎం.సందీప్, డాక్టర్ నాగేందర్, పారా సిబ్బంది చిరంజీవి, జానీపాషా, కృష్ణ, శ్రీకాంత్, నాగేందర్, నాగరాజు, రమ్య, సిబ్బంది నారాయణ, శ్యాంసింగ్, నర్సయ్య, వాల్యలు, గోపాలమిత్రలువెంకట్రెడ్డి, ప్రభాకర్, సందీప్, విజయ్, శ్రీను, పంచాయతీ సెక్రటరీ విజయ్ పాల్గొన్నారు.

# కాంతమ్మ మాతృ యజ్ఞం

**మొదటి పేజీ తరువాయి...**

హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, ఎంపీలు డాక్టర్ కడియం కావ్య, బలరాం నాయక్, రఘువీర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ విప్ రామచంద్ర నాయక్, నగర మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కడియం శ్రీహరి, రేవూరి ప్రకాష్ రెడ్డి, కేఆర్ నాగరాజు, గండ్ర సత్యనారాయణ రావు, ప్రజా ప్రతినిధులు ఇతర ప్రముఖులు హాజరు కాగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తదితరులు ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

హెలికాప్టర్ లో హైదరాబాద్ నుండి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డిని పరామర్శించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి హైదరాబాద్ నుండి హెలికాప్టర్ ద్వారా హనుమకొండ సుబేదారిలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల



మైదానంలో ఏర్పాటు చేసిన హెలిపాడ్ వద్ద దిగారు. దొంతి మాధవ రెడ్డిని పరామర్శించేందుకు హెలికాప్టర్ ద్వారా ఆర్ట్స్ కళాశాల మైదానానికి చేరుకున్న సీఎం రేవంత్ రెడ్డికి రాష్ట్ర మంత్రి అనసూయ సీతక్క, ఎంపీలు పోరిక బలరాం నాయక్, డాక్టర్ కడియం కావ్య, మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, నాయిని రాజేందర్ రెడ్డి, రేవూరి ప్రకాష్ రెడ్డి, కే ఆర్. నాగరాజు, గండ్ర సత్యనారాయణ, హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు స్నేహ శబరీష్, డాక్టర్ సత్య శారద, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, టీజీ ఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి, గ్రేటర్ మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, పలువురు కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు పుష్ప గుచ్ఛాలు అందించి ఘన స్వాగతం పలికి శాలువాలతో సత్కరించారు. ఆర్ట్స్ కళాశాల మైదానం నుండి రోడ్డు మార్గంలో పీజీఆర్ గార్డెన్ లో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాతృ మూర్తి దొంతి కాంతమ్మ మాతృ యజ్ఞం కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యే లు దొంతి కాంతమ్మ చిత్రపటం వద్ద పూలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డితో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు మాట్లాడారు. ఎమ్మెల్యే మాధవ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్ట్స్ కళాశాల మైదానానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు చేరుకున్నారు.

తిరిగి హైదరాబాద్ కు హెలికాప్టర్ లో సీఎం తదితరులు బయలుదేరారు.

వరంగల్ పర్యటనకు విచ్చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డిని పరామర్శించిన అనంతరం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానం వద్ద ఏర్పాటు చేసిన హెలిపాడ్ నుండి హెలికాప్టర్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ రఘువీర్ రెడ్డి బయలుదేరారు. వారికి అధికారులు ప్రజాప్రతినిధులు వీడ్కోలు పలికారు. ముఖ్యమంత్రి వరంగల్ పర్యటన నేపథ్యంలో వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ పటిష్ట బందోబస్త్ ఏర్పాటు చేశారు.

# ధాన్యం దిగుబడిలో ఆల్ టైం రికార్డ్

**మొదటి పేజీ తరువాయి...**

శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర ,ఇతర ఉన్నతాధికారులతో హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, పౌరసరఫరాలు, సంబంధిత శాఖల అధికారులతో ధాన్యం సేకరణపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫెరెన్స్అనంతరం ఆదనపు కలెక్టర్ జిల్లా అధికారులతో మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో ఖరీఫ్ ధాన్యం కొనుగోలుకుగాను 375 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఇందులో భాగంగా ఇప్పటికే అన్ని కేంద్రాలకు అవసరమైన సామాగ్రిని పంపించామని, ఇంకా మరో 25 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసుకునెందుకు అవకాశం ఉందని చెప్పారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు పంపించే విషయంలో లారీల సమస్య తలెత్తకుండా చూడాలని, మిల్లుల వద్ద అన్లోడింగ్ సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని, ఆయా కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన గన్నీ బ్యాగులు, టార్పాలిన్లు ,అలాగే తేమ కొలిచే యంత్రాలు, తూకం వేసే యంత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలని అన్నారు. రైతులు నాణ్యత ప్రమాణాలు కలిగిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేలా చూడాలని , నాణ్యత ప్రమాణాలు ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేయాలన్నారు. మండల స్థాయిలో ఐకెపి కేంద్రాలకు సంబంధించి ఏపీఎంలు పర్యవేక్షణ చేయాలని తెలిపారు. హార్వెస్టర్ల వివరాలను సైతం సేకరించాల్సిందిగా ఆయన ట్రాన్స్పోర్ట్ ,పౌరసరఫరాల శాఖ అధికారులను ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు పంపించేందుకుగాను ముందుగా 40




లారీలు ఏర్పాటు చేయాలని ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్ను ఆదేశించారు.

అంతకుముందు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ ధాన్యం దిగుబడిలో తెలంగాణ రాష్ట్రం ఆల్ టైం రికార్డ్ సాధించిందని, ఈ వానాకాలం 148.3 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి రానుందని తెలిపారు. ఈ ఖరీఫ్ లో పెద్ద ఎత్తున ధాన్యం వస్తున్నందున జిల్లా అధికార యంత్రాంగాలు అప్రమత్తంగా ఉండాలని, అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించాలని, ప్రత్యేకించి ధాన్యం రవాణాపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, ఎక్కడ రవాణా సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. రైతులు నాణ్యతా ప్రమాణాలతో ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తెచ్చే విధంగా అవగాహన కల్పించాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులు ధాన్యం అమ్మేందుకు నిరీక్షించే పరిస్థితి తీసుకురావద్దని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు పంపించాలని, ఈ విషయంలో మిల్లర్లతో సమన్వయం చేసుకోవాలని, రైతులకు ఎక్కడ అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. గత యసంగిలో అధికారులు, మిల్లర్లు, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకుల సమన్వయంతో సత్ఫలితాలను సాధించడం జరిగిందని ఆయన తెలిపారు .

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలు ధాన్యం సేకరణను విజయవంతంగా నిర్వహించడం జరిగిందని, అదేవిధంగా 2025-26 ఖరీఫ్ ధాన్యం సేకరణను పూర్తి చేయాలని ఆదేశించారు. ధాన్యంతో పాటు, పత్తి, మొక్కజొన్న, సోయా పంటల సేకరణపై కూడా దృష్టి సారించాలని అన్నారు.

అదనపు ఎస్పీ రమేష్, జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశం, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ గోపికృష్ణ ,వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్ ,జిల్లా సహకార అధికారి పత్యానాయక్, మార్కెటింగ్ శాఖ ఏడి ఛాయాదేవి, తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

# అనుమానాస్పద మృత్యువా హత్య అనే కోణంలో

# విచారణ కొనసాగుతుంది.

**మృతి చెందిన గురుకుల విద్యార్థి కుటుంబాన్ని ప్రభుత్వపరంగా ఆదుకుంటాం.**

**విద్యార్థి మృతిని రాజకీయం చేయవద్దని కోరుకుంటున్నా**

**సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను సందర్శించిన మంత్రి పొన్నం ప్రభాకర్**



**హుస్నాబాద్ అక్షిత ప్రతినిధి** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం జిల్లెల్లగడ్డ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను బుధవారంరాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సందర్శించారు.అనంతరం పాఠశాలలో ఈనెల 7 వ తేదీన పాఠశాలలో అనుమానా స్పద ంగా మృతి చెందిన విద్యార్థి వివేక్ ఘటన పై ఉపాధ్యాయులను అడిగి ఆరా తీసిన మంత్రి పొన్నం ప్రభాకర్ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ గత వారం పది రోజుల క్రితం తోటి పిల్లలతో ఆడుకుంటూ విద్యార్థి వివేక్ ప్రమాదవ శాత్తు మృతి చెందడం దురదృష్టకరమని విద్యార్థి ప్రమాదవశాత్తు మృతి చెందడం జరిగిందని ప్రాథమిక విచారణలో తేలింది, కానీ ఇంకా మరేదైనా కోణం ఉందా అనే విషయంపై విచారణ జరుగుతోందని ఆయన తెలిపారు.విద్యార్థి కుటుంబానికి ప్రభుత్వపరంగా అందే సహాయం తప్పకుండా చేస్తాం విద్యార్థి మృతిని రాజకీయం చేయొద్దని కోరుతున్నానని ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా గురుకులాలలో విద్యార్థులను ఉపాధ్యాయులు సిబ్బంది స్వయంగా పర్యవేక్షించాలని సూచించారు

# రక్త దానం ప్రాణదానం



**సూర్యాపేట టౌన్, అక్టోబర్ 15, అక్షిత న్యూస్:** రక్తం దానం చేయడం వలన మరొకరికి ప్రాణం పోసిన వాళ్లమవుతామని జిల్లా బిఆర్ఎస్ నాయకులు గండూరి కృపాకర్ అన్నారు. బుధవారం మద్దిరాల గ్రామానికి చెందిన జక్కుల సైదమ్మ (50) అనారోగ్యంతో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్రమంలో, అత్యవసరంగా బి పాజిటివ్ గ్రూప్ రక్తం అవసరం ఉండటంతో ఆ కుటుంబ సభ్యులు జిల్లా బిఆర్ఎస్ నాయకులు గండూరి కృపాకర్ ను సంప్రదించగా, దీంతో ఆయన తన మిత్రుడు కందగట్ల అనిల్ ది బి పాజిటివ్ గ్రూప్ అని తెలుసుకొని వెంటనే ప్రభుత్వ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులకు అతని రక్తాన్ని అందజేశారు. అడిగిన వెంటనే రక్తదానం చేసిన కందగట్ల అనిల్ కి, స్పందించిన గండూరి కృపాకర్ కు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఐక్య ఉద్యమం నిర్మిద్దాం

**జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్**





**ఖమ్మం/అక్షిత బ్యూరో :** బీసీలకు లో 42% రిజర్వేషన్ల సాధనకై రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఆందోళన కార్యక్రమాల్లో భాగంగా ఖమ్మం పట్టణ ంలోని అంబేద్కర్ భవనంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ అధ్యక్షుతన వివిధ కుల సంఘాల సమావేశం జరిగింది ఈ సమావేశాన్ని ఉద్దేశించి నారాయణవరపు శ్రీనివాస్ మాట్లాడుతూ బీసీ కులాల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతున్న సమయంలో అన్ని కుల సంఘాలు ఒక వేదికగా అవ్వవలసిన అవసరం ఏర్పడిందని ఈ రాష్ట్రంలో 5% శాతం లేని వాళ్ళు 80% పదవులను అనుభవిస్తున్నారని 56% ఉన్న బీసీలకు మాత్రం 42 శాతం రిజర్వేషన్లు ఇస్తానంటే అడ్డుకుంటున్నారని భవిష్యత్ తరాల బీసీ బిడ్డల కోసం రాజ్యాంగబద్ధమైన మన హక్కులు సాధి ంచుకోవడం కోసం అన్ని బీసీ కుల సంఘాలు ఒక్కటై ఐక్య ఉద్యమాలు నిర్మించాలని ఆయన పిలుప ునిచ్చారు. అనంతరం ఈనెల 18 న రాష్ట్రవ్యాప్తంగా జరిగే బంద్ లో ఖమ్మం పట్టణంతోపాటుగా జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో బంద్ కార్యక్రమాన్ని నిర్వహించాలని పిలుపునిచ్చారు. అనంతరం 14 మంది కన్వీనర్లను నియమించారు

కన్వీనర్లు గా నారాయణవరపు శ్రీనివాస్ మోడేపల్లి కృష్ణమాచారి బత్తినిమధు గౌడ్ పిండిప్రోలు రామమూర్తి పెళ్లూరు విజయకుమార్ బొల్లి నాగరాజు మోతుకూరి వెంకటాచారి బసటి హనుమంతరావు రమేష్ మల్సూర్ వంగల కొండలు నల్లమస సుగుణ పుల్లయ్య అనుమల సోమయ్య ప్రకటించారు.వివిధ సంఘాల నాయకులు లింగనబోయిన పుల్లారావు మసనం శివ గాదె వెంకటరామయ్య వీరన్న రామ్మూర్తి గౌడ్ సుంకర శ్రీనివాస్ నాగరామాచారి శివ తో పాట్టుగా పెద్ద ఎత్తున వివిధ సంఘల నాయకులు పాల్గొన్నారు.

# దిష్టిబొమ్మ దగ్ధం




**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** ఎంసీపీఐయు, ఆర్ఎంపీఐ కమ్యూనిస్టు కోఆర్డినేషన్ కమిటీ జాయింట్ కేంద్ర కమిటీ సమావేశాలు మహారాష్ట్ర థానే జిల్లా బివాడి తాలూకా గణేష్ పురిలో జరిగిన సందర్భంగా ఈ నెల 15న దేశవ్యాప్తంగా సామాజిక వివక్ష తకు లింగ వివక్షతకు వ్యతిరేకంగా దిష్టిబొమ్మ దగ్ధం చేసి నిరసన కార్యక్రమాలు చేయాలని పిలుపు లో భాగంగా నల్గొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మిర్యాలగూడలో బుధవారం అంబేద్కర్ విగ్రహం దగ్గర దిష్టి బొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఎంసీపీఐయు కేంద్ర కమిటి సభ్యులు వస్కుల మట్టయ్య, ఎంసీపీఐయు జిల్లా కార్యదర్శి వస్కుల సైదమ్మ, జిల్లా సహాయ కార్యదర్శి పోతుగంటి కాశి మాట్లాడుతూ దేశంలో రోజురోజుకు బలపడుతున్న ఫాసిస్టు మనువాదం వలనే సామాజిక అణిచివేత తీవ్రంగా మారుతుందన్నారని దానిలో భాగమే సుప్రీంకోర్టు సిజేఐ బిఆర్.గవాయ్ పై బూటు తో దాడి, హర్యానాలో దళిత ఐపిఎస్ అధికారిపై సామా జిక వివక్షత కారణంగా చేసుకొన్న ఆత్మహత్య, ఆంధ్రప్రదేశ్ లో సబ్ ఇన్స్పెక్టర్ విష్ణుమూర్తి ఆత్మ హత్య, ఒరిస్సాలో దళిత మహిళ సజీవ దహనం, విలేజి అభివృద్ధి కమిటీల పేరుతో తెలంగాణలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో సామాజిక బహిష్కర ణలు, దాడులు, పరువు హత్యల పరంపర సాగుతు ందని ఈ కల్చర్ను కేంద్రంలోని ఆర్ఎస్ఎస్ నియం త్రణలోని బిజెపి ప్రభుత్వం పెంచి పోషిస్తున్న తీరుకు వ్యతిరేకంగా సామాజిక అణిచివేత, లైంగిక దాడులకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ప్రజలు ఉద్యమించాలన్నారు కార్యక్రమంలో కిరణ్, భరత్, జ్యోతి, కమలమ్మ, లాలు, మచ్చ సైదులు పాల్గొన్నారు.

# పూలే విదేశీ విద్యా సంఖ్య పెంచడం హర్షణీయం



**వరంగల్లి అక్షిత బ్యూరో:** పూలే విదేశీ విద్యా జ్యోతి పథకం కింద ఉన్నత విద్య కోసం విదేశాలకి పంపే విద్యార్థుల సంఖ్యని ప్రతి సంవత్సరం 300 నుండి 700 కి పెంచిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బిసి జాక్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు కృతజ్ఞతలు తెలియజేశారు.యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో దారబోయిన సతీష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొన్న డాక్టర్ శేషు మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా విదేశాలకి పంపే బీసీ విద్యార్థుల సంఖ్యను వారికి ఇస్తున్న నగదు ప్రోత్సాహకాన్ని పెంచాలని చేసిన ఉద్యమ ఫలితంగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం కానీ 56 శాతం ఉన్న బీసీలకి 134 కులాల నుండి లబ్ధిదారుల సంఖ్యను కనీసం 1000 కైనా పెంచితే బాగుండదని అభిప్రాయప డినారు. బీసీ నాయకులు నేదునూరి రాజమౌళి మాట్లాడుతూ ఈ పథకం క్రింద ఎంబీసీలను, సంచార జాతుల విద్యార్థులను అధికంగా రాజకీయ ప్రమేయం లేకుండా అర్హత ఆధారంగా ఎంపిక చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినారు.బీసీ ఎంబీసీల కార్పొరేషన్ మాదిరిగానే సంచార జాతుల కార్పొరేషన్ ని కూడా ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. బుట్టి శ్యామ్ యాదవ్ మాట్లాడుతూ అక్టోబర్ 18 న జరిగే బంద్ ఫర్ జస్టిస్ ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేసినారు.ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు సోమిడీ అంజన్ రావు తెలంగాణ కొమరయ్య చాపర్తి కుమారస్వామి చిన్నాల యశ్వంత్ యాదవ్ డేనియల్ కేడల ప్రసాద్ పాల రవి ఐతం నగేష్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలోని బెస్ట్ అవార్డులు అందుకున్న ఆయాలు,టీచర్లు..



**డిండి, అక్షిత ప్రతినిధి :** మహిళా శిశు సంక్షేమ మహిళా శిశు అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా బుధవారం దేవరకొండ ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గత నెల 17, నుండి ఈనెల 18, వరకు పోషణ మాసంలో ఉత్తమ సేవలందించిన అంగన్వాడి ఆయాలకు బెస్ట్ అవార్డులు అందించారు.ఈ సందర్భంగా దేవరకొండలోని ఐసిడిఎస్ ఆధ్వర్యంలో జరిగినటువంటి కార్యక్రమంలో భాగంగా డిండి మండల కేంద్రంలోని అంగన్వాడి సెంట్రల్ లో పనిచేస్తున్నటువంటి ఆయా సైదమ్మకు బెస్ట్ అవార్డు రావడంతో ఆమెకు దేవరకొండ తహసిల్దార్ ఎంపీడీవో సూపర్వైజర్ ప్రశంస పత్రం అందజేశారు. అదేవిధంగా డిండి మండలంలోని కందుకూరు సెక్టార్ పరిధిలోని సూపర్వైజర్ రమణ కు తావక్లపూర్ అంగన్వాడి కేంద్రం 2 అంగన్వాడి టీచర్ భయ్యా రామ అంగన్వాడి కేంద్రం 1 ఆయా సైదమ్మ కు ఉత్తమ సేవలందించినందులకు ఉత్తమ అవార్డు గ్రహీతలుగా ప్రశంస పత్రం దేవరకొండ ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అందజేశారు.ఈ కార్యక్రమంలో దేవరకొండ ఐసిడిఎస్ సిడిపిఓ చంద్రకళ, దేవరకొండ తహసీల్దార్ ఎంపీడీవో సూపర్వైజర్లు అంగన్వాడి టీచర్లు అంగన్వాడి ఆయాలు ఐసిడిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ స్కేటింగ్‌కు స్మార్ట్ కిడ్జ్ విద్యార్థిని ఎంపిక

**చిన్నారి పసుపులేటి వీక్షకు స్కేటింగ్ లో పతకాల పంట**







**ఖమ్మం/అక్షిత బ్యూరో :** ఖమ్మంలో స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో ఒకటో తరగతి విద్యార్థిని పసుపులేటి వీక్ష జాతీయస్థాయి స్కేటింగ్ పోటీలకు ఎంపికై జిల్లా ఖ్యాతిని ఇనుమడింప చేసింది. పాఠశాల చిన్నారి వీక్ష హైదరాబాదులో నిర్వహించిన తెలంగాణ స్టేట్ ఇంటర్ డిస్ట్రిక్ట్ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్షిప్ 2025 రాష్ట్ర స్థాయి రోలర్ స్కేటింగ్ పోటీలలో రెండు విభాగాలలో పతకాలను సొంతం చేసుకుంది. 400 మీటర్ల రోలర్ స్కేటింగ్ లో సిల్వర్ మెడల్ మరో విభాగం 600 మీటర్ల స్కేటింగ్లో మరో సిల్వర్ మెడల్ ను సాధించి డిసెంబర్ లో జరిగే జాతీయ స్థాయి రోలర్ స్కేటింగ్ పోటీలకు ఎంపికైంది. అదేవిధంగా జిల్లాస్థాయి స్కేటింగ్ పోటీలలో 600 మీటర్ల విభాగంలో గోల్డ్ మెడల్ ను, 400 మీటర్ల స్కేటింగ్ విభాగంలో సిల్వర్ మెడల్ ను సాధించింది. పలు విభాగాలలో రోలర్ స్కేటింగ్ లో వరుసగా పతకాల పంట పండించిన చిన్నారి పసుపులేటి వీక్షను పాఠశాల కరస్పాండెంట్ చింత నిప్పు కృష్ణ చైతన్య బుధవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో మెడల్స్ అందించి అభినందించారు. ఈ సందర్భంగా కరెస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ తమ పాఠశాలలో చదువుతోపాటు క్రీడా సాంస్కృతిక సాంప్రదాయ అంశాలలో ప్రత్యేకంగా తర్ఫీదు ఇస్తున్నామన్నారు. అందువలన పాఠశాల చిన్నారులు వివిధ జాతీయ, రాష్ట్ర ,జిల్లా స్థాయి పోటీలలో నైపుణ్యాలను ప్రదర్శించి బహుమతులను పొందుతున్నారని తెలిపారు. చిన్నారి పసుపులేటి వీక్ష జాతీయ స్థాయి రోలర్ స్కేటింగ్ పోటీలకు ఎంపిక కావడం ఆనందంగా ఉందని తెలియజేశారు. పసుపులేటి వీక్షను పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు అభినందించారు.

# పీపుల్స్ ప్రెసిడెంట్ కలాం జీవితం యువతకు స్ఫూర్తిదాయకం...

**పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**పటాన్‌చెరులో ఘనంగా మిస్సైల్ మాన్ అబ్దుల్ కలాం జయంతి వేడుకలు**





**పటాన్‌చెరు అక్షిత ప్రతినిధి.** పీపుల్స్ ప్రెసిడెంట్ అబ్దుల్ కలాం జీవితం యువతకు స్ఫూర్తిదాయకమని పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.అత్యంత సామాన్య కుటుంబం నుండి జీవితాన్ని ప్రారంభించి ,భారత దేశ అత్యున్నత రాష్ట్రపతి పదవి చేపట్టడంతో పాటు రక్షణ రంగంలో మిస్సైల్ మెన్ గా గుర్తింపు పొందిన మహా వ్యక్తి అని కొనియాడారు.డాక్టర్ అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకొని.. పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అబ్దుల్ కలాం కాంస్య విగ్రహానికి ఎమ్మెల్యే పూల మాలవేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ..అబ్దుల్ కలాం ఆశయాలను భవిష్యత్తు తరాలకు అందించాలన్న సమున్నత లక్ష్యంతో ప్రత్యేకంగా కేజీ టు పీజీ విద్యా ప్రాంగణంలోనే ఆయన కాంస్య విగ్రహాన్ని సొంత నిధులతో ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు .ప్రతిరోజు ఆయన విగ్రహాన్ని చూసినప్పుడల్లా ప్రతి విద్యార్థి అబ్దుల్ కలాం జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లాలని విజ్ఞప్తి చేశారు. నేటితరం విద్యార్థులు చదువుతోపాటు క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలని కోరారు.

ప్రస్తుత సమాజాన్ని పట్టిపీడిస్తున్న మాదకద్రవ్యాలను తరిమి కొట్టాల్సిన గురుదర బాధ్యత విద్యార్థి లోకం పైన ఉందన్నారు.ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహాగౌడ్,గూడెం మధుసూదన్ రెడ్డి,డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్,మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ అశోక్,షకీల్ లడ్డు,ఇమ్రాన్,పట్టణ పుర ప్రముఖులు,సీనియర్ నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలి.

**ప్రభుత్వ పథకాలను ప్రజలలో తీసుకెళ్లాలి.**

**బ్లాక్ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్**

**సమావేశంలో పాల్గొన్న ఏఐసిసి పరిశీలకురాలు జ్యోతి రాథోలే**



**హుస్నాబాద్ అక్షిత ప్రతినిధి** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో మరియు మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలని అన్ని గ్రామాలలో కాంగ్రెస్ జెండా ఎగిరేయాలని అందుకు ప్రతి కార్యకర్త నాయకులు సమన్వయంతో పని చేయవలసిన అవసరం ఉందని రాష్ట్ర రవాణా మరియు బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు బుధవారం హుస్నాబాద్ పట్టణంలోని తిరుమల గార్డెన్ లో జిల్లా స్థాయి బ్లాక్ కాంగ్రెస్ కార్యకర్తల సమన్వయ సమావేశంలో ఆయన మాట్లాడారు ఈ సమావేశంలో ఏఐసీసీ పరిశీలి కురాలు జ్యోతి రాథోలే తో కలిసి ఆయన పాల్గొన్నారు అనంతరం కార్యకర్తలు ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ

జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడికి అధికారం ఇవ్వాలని కొత్త విధానాన్ని కాంగ్రెస్ పార్టీ తీసుకువచ్చిందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం లో పాల్గొన్న ఏఐసీసీ పరిశీలకు రాలు జ్యోతి రాతోలే, చొప్పదండి ఎమ్మెల్యే సత్యంతో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పదవులు స్ట్రాంగ్ గా ఉండాలంటే పార్టీ బలోపేతానికి ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పనిచేయాలని సూచించారు. కాంగ్రెస్ పదవుల్లో ఉండడం గొప్ప కాదు, కాంగ్రెస్ పదవుల్లో ఉన్న లీడర్ తమ బూతులో గెలవాలి అప్పుడే ఆ లీడర్ యొక్క బలం నిరూపణ అవుతుందని అన్నారు. రాబోయే మున్సిపల్, స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా ఏంటో చూపాలని కార్యకర్తలకు సూచించారు.

## గంగారంలో మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏ పి జె అబ్దుల్ కలాం జయంతి వేడుకలు



**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** సత్తుపల్లి మండల పరిధిలోని గంగారం స్వయంప్రతిపత్తి కలిగిన సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ సేవా పథకం (నేషనల్ సర్వీస్ స్కీం )ఆధ్వర్యంలో భారత రత్న, మిస్సైల్ మ్యాన్, భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏ పి జె అబ్దుల్ కలాం జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతిని పుర్కసరించుకొని కళాశాల సెక్రటరీ మరియు కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ మన భారతదేశానికి రాష్ట్రపతిగా చేసిన సేవలు ప్రతి భారతీయుడికి ఆదర్శం. ఆయన ఎక్కువగా విద్యార్థినీ,విద్యార్థులతో మమేకం అయ్యేవారు అని , విద్యార్థులను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో వారికి ఎల్లప్పుడు తన అనుభవాలను వివరిస్తూ కలలు కనండి వాటిని సాకారంచేసుకోండి అనే నినాదంతో ఉండేవారని చెప్పారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వూటుకూరి శేషారత్నకుమారి మాట్లాడుతూ ఏ.పి.జె. అబ్దుల్ కలామ్(1931 అక్టోబరు 15- 2015 జులై 27) భారత 11వ రాష్ట్రపతి, క్షిపణి (మిస్సైల్)శాస్త్రవేత్త. అతని పూర్తిపేరు అవుల్ పకీర్ జైనుల్ అబిదీన్ అబ్దుల్ కలామ్. తమిళనాడు లోని రామేశ్వరంలో పుట్టి పెరిగారు. తిరుచిరాపల్లి లోని సెయింట్ జోసెఫ్ కళాశాలలో భౌతిక శాస్త్రం అభ్యసించాడు. చెన్నైలోని మద్రాస్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల నుంచి ఏరోస్పేస్ ఇంజనీరింగ్ పట్టా పొందారు. భారత రాష్ట్రపతి పదవి చేపట్టడానికి ముందు, రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ, భారతీయ అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో)లో ఏరోస్పేస్ ఇంజనీర్ గా పనిచేశారు. భారతదేశపు మిస్సైల్ మ్యాన్ (క్షిపణి పితామహుడు)గా పేరుగాంచారు. కలామ్ ముఖ్యంగా బాలిస్టిక్ క్షిపణి, ప్రయోగ వాహన సాంకేతికత అభివృద్ధికి కృషిచేశారు ఆయన ప్రజల రాష్ట్రపతిగా పేరుపొందారని తెలియజేసారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ మరియు కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్ రెడ్డి ,కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వూటుకూరి.శేషారత్నకుమారి, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ షేక్.యాకూబ్ , జాతీయ సేవా పథకం(నేషనల్ సర్వీస్ స్కీం) ఆఫీసర్ బలుసుపాటి.సీతారాములు అసిస్టెంట్ ప్రొఫెసర్,అన్ని ఇంజనీరింగ్ బ్రాంచీల విభాగాధిపతులు,ఎన్ ఎస్ ఎస్ విభాగం విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY



# రిటైర్డ్ ఉద్యోగుల ప్రదర్శన-ధర్నా




## పెండింగ్ బకాయిల విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ పెన్షనర్ల ర్యాలీ ధర్నా

**ఖమ్మం/అక్షిత బ్యూరో :** 30 సంవత్సరములు పైగా ప్రభుత్వ సర్వీసులో సేవలు అందించి రిటైర్ అయిన ప్రభుత్వ ఉద్యోగుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ న్యాయబద్ధంగా రావలసిన ప్రయోజనాలను బకాయిలను విడుదల చేయకుండా వారిని తీవ్ర మానసిక ఆందోళనకు గురి చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వ విధానాలు నిరసిస్తూ ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా శాఖ ఆధ్వర్య ంలో నేడు కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన ప్రదర్శన ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా శిబిరాన్ని ప్రారంభిస్తూ జిల్లా అధ్యక్షులు కళ్యాణం కృష్ణయ్య మాట్లాడుతూ గత 18 నెలలుగా రిటైర్ అయిన ఉద్యోగుల జిపిఎఫ్ గ్రాచుటీ కమ్యూ టేషన్ సరెండర్ లీవ్ తదితర ఆర్థిక బకాయిలను విడుదల చేయకపోవడంతో జిల్లాలో కొంతమంది రిటైర్డ్ ఉద్యోగులు ఆవేదన చెంది మరణించారు. వారి మరణానికి బాధ్యులు ఎవరని ఆయన ప్రశ్నించారు. 2024 మార్చి తదుపరి ఉద్యోగ విరమణ చేసిన వారికి పెన్షనరీ ప్రయోజనాలు రాకపోవటంతో ఆవేదన చెంది జీవితాన్ని చాలిస్తున్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం సుబ్బయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి బకాయిల చెల్లింపు కోసం ఏడు వందల కోట్లు విడుదల చేస్తామని ప్రకటించి మాట నిలుపుకోలేదని దానితో అనేక చెల్లింపులు నిలిచిపోవడంతో వేలాదిమంది రిటైర్డ్ ఉద్యోగులు ఆర్థిక మానసిక సమస్యలతో సతమతమవుతు న్నారని తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉన్న సబ్ ట్రెజరీ కార్యాలయాన్ని ఖమ్మం నగరానికి మార్చాలని ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసిన చర్యలు తీసుకోకపోవడంతో ఖమ్మం నగరం నుండి పెన్షన ర్లు సబ్ ట్రెజరీ కార్యాలయానికి రాలేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. జిల్లా కార్యదర్శి తాళ్లూరి వేణు మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలోని వెల్నెస్ సెంటర్లో మందులన్నీ లభించడం లేదని అన్ని రకాల పరీక్షలు నిర్వహి ంచడం లేదని దానితో అనేకమంది ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించ వలసి వస్తుందని జిల్లా కలెక్టర్ మంత్రివర్యులు జోక్యం చేసుకొని వెల్నెస్ సెంటర్ను ఆధునికరిం చాలని తెలిపారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం గౌరవంగా జీవించే హక్కును పెన్షన ర్లకు కల్పించాలని అదేవిధంగా సీనియర్ సిటిజన్స్ గౌరవంగా జీవించే హక్కును కాలరా యొద్దని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మరియు మానవ హక్కుల కమిషన్ 2007 ప్రకారం వృద్ధుల హక్కుల ను పరిరక్షించా లని తెలిపారు. రిటైర్డ్ ఉద్యోగుల హక్కులను కాపాడాలని తెలిపారు. పంచాయతీ రాజ్ మాజీ సంఘ నాయకులు వెంకటపతి రాజు మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగుల హక్కులను ప్రభు త్వం ఉల్లంఘించవద్దని వారికి ధర్మబద్ధంగా రావలసిన ప్రయోజనాలను వెంటనే కల్పించాలని తెలిపారు. సీనియర్ నాయకులు ఎన్ కృష్ణమోహన్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇవ్వవలసిన ఐదు డి ఏ లను మరియు పిఆర్సి ప్రయోజనాలను కల్పించా లని. గత ప్రభుత్వం పై ఉద్యోగ పెన్షనర్లకు ఉన్న వ్యతిరేకతతోనే నేడున్న ప్రభుత్వాన్ని బలపరిచామని ఈ విషయం గుర్తుంచుకొని ఉద్యోగస్తులను పెన్షనర్లను ఇబ్బం దులకు గురి చేయవద్దని తెలిపారు. ధర్నా శిబిరం నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం పెన్షనర్లు ప్లకార్డులతో ప్రదర్శన నిర్వహించారు. ఎస్ టి ఓ కార్యాలయాన్ని ఖమ్మం నగరానికి మార్చాలని వెల్నెస్ సెంటర్ ఆధునికరి ంచాలని జిల్లా మెడికల్ బోర్డులో గల సమస్యలు పరిష్కరించాలని. రిటైర్డ్ ఉద్యోగులకు రావలసిన ప్రయోజనాలను వెంటనే విడుదల చేయాలని. 5 పెండింగ్ డీఏలను విడుదల చేయాలని పిఆర్సి ప్రయోజనాలను కల్పించాలని డిమాండ్ చేస్తూ ప్రదర్శనగా జిల్లా కలెక్టర్ వరకు వెళ్లి జిల్లా కలెక్టర్ కి వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని సత్తుపల్లి కల్లూరు వైరా పెనుబల్లి ఏను కూరు తల్లాడ వైరా మధిర కూసుమంచి నేలకొండ పల్లి తదితర మండలాల నుండి వందలాది మంది పెన్షనర్లు ఈ ప్రదర్శన ధర్నాలో పాల్గొన్నారు. జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ దుర్గా దేవి సమస్యలను పాట రూపంలో వినిపించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కళ్యాణం కృష్ణయ్య. కార్యదర్శి ఎం సుబ్బయ్య జిల్లా కార్యదర్శి తాళ్లూరు వేణు ఉపాధ్యక్షులు టి జనార్ధన్ ఆర్థిక కార్యదర్శి డీకే శర్మ.

ఆర్గనైజింగ్ కార్యదర్శి పి సాంబశివరావు వై కాజా మొయినుద్దీన్ పి రాజారావు కూతురు కృష్ణమూర్తి చెల్లి బాబురావు రాయల వెంకట నారాయణ బసవరావ్ యు వెంకటేశ్వర్లు ఆదినారాయణ హనుమంతరావు రమేష్ రమణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ రాష్ట్రపతి డాక్టర్ అబ్దుల్ కలామ్ జయంతి



**కోదాడ అక్షిత ప్రతినిధి** కోదాడ పట్టణంలోని గాంధీ పార్క్ లోగల డాక్టర్ ఏ.పి.జే అబ్దుల్ కలామ్ విగ్రహానికి బి ఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు షేక్ నయం పాల్గొని పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు ఈ సందర్భంగా షేక్ నయీమ్ మాట్లాడుతూ... డాక్టర్ ఏ.పి.జె.అబ్దుల్ కలామ్ పేద మహ్మదీయ కుటుంబంలో పుట్టి అనేక కష్టాలను ఎదుర్కొని, పేపర్ బాయ్ గా పనిచేస్తూ, వీధి దీపాల కింద విద్యనభ్యసించి, మనషి జీవితంలో చదువు ఎంతో అవసరం అని మనిషికి చదువుంటే ఎన్నో సాధించవచ్చని ఒకవైపు పేదరికంలో మగ్గుతూ చదువుపట్ల ఆసక్తి కనబరచి ఉన్నత చదువులను అభ్యసించి, గొప్ప శాస్త్రవేత్తగా అనేక ప్రయోగాలు చేసి మన దేశ రక్షణ రంగాన్ని ఉన్నత స్థాయిలో నిలిపిన పితామహుడు డాక్టర్ ఏ.పి.జే.అబ్దుల్ కలామ్ అని ఆయన కొనియాడారు అంతేకాక భారత రాష్ట్రపతిగా మన దేశానికి తన సేవలను అందిం చిన గొప్ప నాయకుడు అని ఆయన గుర్తుచేశారు. కలలు కనండి వాటిని సాకారం చేసుకోండి అని అనేకమంది విద్యార్థులను మేధావులుగా తీర్చిదిద్దిన మహనీయుడు, ఆయనకు బోధించడం అంటే చాలా ఇష్టం అందుకే అనేక యూనివర్సిటీలలో విద్యార్థు లకు ఉన్నత భావాలతొ కూడిన బోధనలు చేశాడ న్నారు ఆయన రాష్ట్రపతిగా తనకంటు ఒక ప్రత్యేక మైన గుర్తింపు తెచ్చుకున్నాడని. తన పదవి ముగిసిన తర్వాత కూడా ఆయన వివిధ కళాశాలలో, యూనివ ర్సిటీలలో విద్యాబోధన చేసిన నిజమైన విశ్వగురువు డాక్టర్ ఏ.పి.జె.అబ్దుల్ కలాం అని ఆయన అన్నారు.

నేటి యువత కలామ్ ని ఆదర్శం గా తీసుకొని ఉన్నత విద్యను అభ్యసించి ఆయన మార్గంలో నడుస్తూ ఆయన ఆశయ సాధన కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ సర్పంచ్ పయిడిమర్రి సత్యబాబు, సంగిశెట్టి గోపాల్, బానోత్ హనుమానాయక్, భూక్యా బాలాజీ, పిట్టల భాగ్యమ్మ, మేదర లలిత, కర్ల సుందర్ బాబు, దొంగరి శ్రీనివాస్, చీమ శ్రీనివాసరావు, జాని ఆర్ట్స్, షేక్ అబ్బుబకర్, షేక్ ఆరిఫ్ పాషా, షేక్ దస్తగిరి, చలిగంటి వెంకట్, సిద్దెల రాంబాబు, గొర్రె రాజేష్, పొదిల క్రాంతి , ఆనందం వెంకట్రావు, చీమ సోమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నల్ల రాములమ్మ మృతి బాధాకరం

### బిఆర్ఎస్ పార్టీ డిండి మండల అధ్యక్షులు రాజినేని వెంకటేశ్వర రావు



**డిండి, అక్షిత ప్రతినిధి :** డిండి మండలం టీ గౌరారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త నల్ల రాములు అయన భార్య నల్ల రాములమ్మ మృతి బాధాకరమని బిఆర్ఎస్ పార్టీ డిండి మండల అధ్యక్షులు రాజినేని వెంకటేశ్వర రావు అన్నారు. బుధవారం ఆమె మృత దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామ ర్శించి ఆ కుటుంబానికి మనోధైర్యం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన భగవంతుని ప్రార్థించారు. ఆమె మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట నల్ల పెద్దయ్య, బయ్యా వెంకటయ్య, గిరమోని శ్రీనివాస్, వెంగల్ రావు, ఎండీ రషీద్, తదితరులు ఉన్నారు.

## బాణసంచా దుకాణాలలో వ్యాపారులు నియమ నిబంధనలను కచ్చితంగా పాటించాలి

### అడిషనల్ డీసీపీలా అండ్ అర్డర్ ప్రసాద్ రావు



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసే బాణసంచా దుకాణాలలో వ్యాపారులు నియమ నిబంధనలను కచ్చితంగా పాటించాలని అడిషనల్ డీసీపీ లా అండ్ అర్డర్ ప్రసాద్ రావు అన్నారు. బాణసంచా దుకాణాల కేటాయింపునకు బుధవారం పోలీస్ కాన్ఫిరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లాటరీ పద్ధతిలో డ్రా తీసి ఒకొక్కరికి దుకాణాలు కేటాయించారు. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ నిబంధనల మేరకునగరంలోని రెండు మైదానాల్లో 128 దీపావళి బాణ సంచా దుకాణాల ఏర్పాటుకు జిల్లా అధికారులు అనుమతిచ్చా రని వీటిని ఎవరు అతిక్రమించవద్దని అన్నారు. డిగ్రీ కళాశాలలో 86 పెవిలియన్ మైదానంలో 42 ఏర్పాటు చేయా లని నిర్ణయించి డ్రా తీసినట్లు తెలిపారు. మొత్తం 148 మంది దరఖాస్తుదారుల్లో 128 దీపావళి బాణసంచా దుకాణాలు కేటాయించిన్నట్లు తెలిపారు. బాణసంచా విక్రయించే వ్యాపారులతో పాటు టపాకాయలు కాల్చే ప్రజలు కూడా తగిన జాగ్రత్తలు పాటించాలని పేర్కొన్నారు. అనుమతి లేకుండా బాణసంచా నిల్వ చేసినా, తయారు చేసినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. దీపావళి సందర్భంగా నగర పరిధిలో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా బాణ సంచా విక్రయదారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. బాణసంచా దుకాణదారులు బకెట్లలో ఇసుక నీరు అందు బాటులో ఉంచుకోవాలన్నారు. అనుమతి లేకుండా ఎవరైన బాణసంచా దుకాణాలు నడుపుతుంటే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు. బాణసంచా దుకాణాల ముసుగులో ఎవరూ కూడా డబ్బులు వసూళ్ళు చేస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు. అదేవిధంగా దుకాణదారులు ఎవరికి డబ్బులు ఇవ్వకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఏసీపీ రమణమూర్తి టూ టౌన్ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్‌లో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు విస్తృత ప్రచారం



**ఖమ్మం /అక్షిత బ్యూరో :** జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు విస్తృత ంగా ప్రచారం చేపడుతున్నారు.వెంగళరావు నగర్ పరిధిలో 120,129 బూత్ లలో ఓటర్లను కలుస్తూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ని గెలిపించాలని అభ్యర్థించారు.ప్రతి వార్డును సందర్శించి ప్రజలతో మాట్లా డారు.కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యమని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉందని సంక్షేమం అభివృద్ధిని చేసి చూపిస్తుందని తెలిపారు.

## పారదర్శకంగా డబుల్ ఇళ్ల విచారణ



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** నెల రోజుల లోపు కచ్చితంగా లబ్ధిదారులందరికీ డబల్ బెడ్ రూమ్ ఇండ్లను మంజూరు చేసి పట్టాలు ఇస్తామని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి వాగ్దానంలో భాగంగా  మిర్యాలగూడలో అన్ని వార్డులలో విచారణ ప్రక్రియ నడుస్తున్నది. లబ్ధిదారులను విచారణకు వచ్చిన ప్రభుత్వాధికారులకు అందుబాటులో ఉండి ఎంక్వయిరీ పారదర్శకంగా ప్రభుత్వ అధికారులు నిర్వహిస్తున్నారు. సర్వే అనంతరం త్వరలో డబల్ బెడ్ రూమ్ ఇళ్లు లబ్ధిదారులందరు ఖచ్చితంగా  వస్తున్నందుకు హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ వెల్ఫేర్ అవేర్నెస్ ఆర్గనైజేషన్ సంస్థ ఫౌండర్ చైర్మన్ మాధవచారి, జాయింట్ సెక్రెటరీ మొహమ్మద్ నాజర్ అలీ మిర్జా లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ లు ఇచ్చే ప్రక్రియ చాలా త్వరగా ప్రారంభించి కేటాయించబోతున్నందుకు స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ కలెక్టర్ ఇలా త్రిపాఠీ, సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ లకు ధన్యవాదాలు తెలిపారు. లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు.

## రామయ్య మృతి బాధాకరం

**: బూత్కూరి వెంకటరెడ్డి.**



**నడిగూడెం, అక్షిత న్యూస్:** మండలం లోని కరివిరాల గ్రామానికి చెందిన పాతకొట్ల రామయ్య మృతి బాధాకరమని నడిగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బూత్కూరి వెంకటరెడ్డి అన్నారు. కరివిరాల మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు పాతకోట్ల నాగేశ్వరరావుతండ్రి పాతకొట్ల రామయ్య అనారోగ్యంతో మృతి చెందగా బుధవారం మృతుని పార్థివ దేహం పై  పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రామయ్య కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. నివాళులర్పించిన వారిలో కాగిత రామచంద్ర పురం ఫ్యాక్స్ చైర్మన్ గోసుల రాజేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు పందిరి వెంకటరెడ్డి,గుండు శ్రీనివాస్,దున్నా శ్రీనివాస్,వేపూరి సుదీర్,మచ్చికంటి వెంకటరెడ్డి, మీడిదొడ్డి శ్రీను, కత్తి విజయ్,దున్నా లింగయ్య,ఎలుగూరి నాగరాజు,గద్దల వెంకటేశ్వర్లు,కొండా పూర్ణా బిఆర్ఎస్ నాయకులు మారుతి ఉపేందర్,దాసరి శ్రీను,పందిటి క్రాంతి కుమార్,గ్రామస్తులు తదితరులు ఉన్నారు.


# గీతంలో ప్రపంచ మానసిక ఆరోగ్య వారోత్సవాలు

**పటాన్‌చెరు అక్షిత ప్రతినిధి.** గీతం స్కూల్ ఆఫ్ సోషల్ సైన్సెస్ లోని అప్లైడ్ సైకాలజీ విభాగం ఈనెల 10-16వ తేదీ వరకు ప్రపంచ మానసిక ఆరోగ్య వారోత్సవాలను నిర్వహిస్తోంది. ఇది ప్రపంచ మానసిక ఆరోగ్య విద్య,అవగాహన, సామాజిక వివక్షకు వ్యతిరేకంగా బలమైన వాదనను ప్రోత్సహించాలని లక్ష్యించారు.'మానసిక ఆరోగ్యం లేకుండా సంతోషంగా ఉండలేరు'అనే నినాదంతో, ముఖ్యంగా సంక్షోభాల సమయంలో వ్యక్తుల మానసిక శ్రేయస్సుకు మద్దతు ఇవ్వడం చాలా ముఖ్యమని,అది ప్రాణాలను కాపాడడమే గాక మానసిక దృఢత్వాన్ని పెంపొందిస్తుందని,వ్యక్తులు, సమాజాలను బలపరుస్తుందని విశ్వసిస్తున్నారు. వారం రోజుల కార్యక్రమాలలో భాగంగా, మనస్తత్వ శాస్త్ర విద్యార్థులు ఒత్తిడి, ఆదర్శ లేదా నిజమైన స్వీయ ఆందోళనను అర్థం చేసుకోవడంపై ఆర్ట్ థెరపీ కార్యశాలబీకెరీర్,ఆరోగ్యం, శ్రేయస్సు, తెలివితేటలు, వ్యక్తిత్వం,సంబంధాలపై మానసిక స్థితిని పరీక్షించే మైండ్ క్వెస్ట్‌బీ వివక్ష,సంస్కృతి ,మనస్సును విప్పడంపై ఆతిథ్య ఉపన్యాసం,ఓ సరదా స్కిట్,ఓపెన్ మైక్ వంటి పలు ముఖాముఖి, సృజనాత్మక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. వీటితోపాటు రిజల్యూషన్, కృతజ్ఞతా చెట్టు ,భావోద్వేగాల బూత్,బయో-మోడల్ ప్రెజెంటేషన్,లెటర్స్ టు యువర్ ఫ్యూచర్ సెల్ఫ్ వంటివి కూడా నిర్వహించారు.ఇవన్నీ ఆత్మపరిశీలన,సానుభూతిని పెంపొందించేలా రూపొందించారు.అధ్యాపకులు విద్యార్థులకు మార్గనిర్దేశం చేసి ప్రేరేపించడమే గాక,రోజువారీ జీవితంలో స్వీయ సంరక్షణ, భావోద్వేగ సమతుల్యత,మానసిక శ్రేయస్సు యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు.మానసిక సమస్యలపై ప్రజా అవగాహన అవశ్యం:డాక్టర్ దల్జీత్ కౌర్ మానసిక ఆరోగ్యం గురించి చర్చించడంలో దాపరికం లేకుండా వ్యవహరించడం,సహాయం కోరడానికి సంకోచించకూడదనే ప్రజా అవగాహన ప్రయత్నాలు ముడిపడి ఉన్నాయని కన్సల్టెంట్ సైకియాట్రిస్ట్,డాన్ హెల్తీ మైండ్స్ వ్యవస్థాపకురాలు డాక్టర్ దల్జీత్ కౌర్ అన్నారు.ప్రపంచ మానసిక ఆరోగ్య వారోత్సవంలో భాగంగా, బుధవారం ఆమె గీతంలో 'వివక్ష, సంస్కృతి,మనస్సు విప్పడం'పై ఆతిథ్య ఉపన్యాసం చేశారు. ఇంగ్లాండ్ యొక్క టైమ్ టు చేంజ్ ప్రచారం గురించి చెబుతూ, మానసిక అనారోగ్యాన్ని బలహీనతగా భావించే సామాజిక పక్షపాతాలను ఎదుర్కోవడానికి స్వీయ కథలు,భాషా సంస్కరణల ప్రాముఖ్యతను ఆమె ప్రముఖంగా ప్రస్తావించారు.సంస్కృతిని మానసిక శ్రేయస్సు కోసం వనరుగా చూడవలసిన అవసరాన్ని ఆమె నొక్కి చెప్పారు. అభిజ్ఞా చికిత్స అంతర్గత వివక్ష చూపకుండా ప్రతికూల అవగాహనలను సమర్థవంతంగా తగ్గించగలదని ,మానసిక వ్యాధి బారిన పడిన యువతకు మద్దతు ఇవ్వడానికి వివక్ష చూపని విధానాన్ని అందిస్తుందని డాక్టర్ కౌర్ తేల్చి చెప్పారు.









# చదివిన పాఠశాలకు పూర్వ విద్యార్థుల దాతృత్వం

**విద్యార్థుల అభివృద్ధి కోసం ముందుకు వచ్చిన పూర్వ విద్యార్థులు**

**కలాం జయంతి సందర్భంగా విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్సుల పంపిణీ**

**దానం కంటే మమకారం గొప్పదని నిరూపించిన పూర్వ విద్యార్థులు**

**కలాం ఆలోచనను ఆచరణలో చూపిన పూర్వ విద్యార్థులు**

**సేవా భావం సమాజానికి దారి దీపం ఉపాధ్యాయుల అభినందన**



**నాగారం అక్షిత న్యూస్ :-** విద్య అంటే జ్ఞానం మాత్రమే కాదు మానవతను పంచడం కూడా అని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు డా. ఎర్ర హరికిషన్ అన్నారు. భారత రాష్ట్రపతి మిసైల్ మాన్ డాక్టర్ ఏపీ జె అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా బుధవారం పసునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సేవా కార్యక్రమం పాఠశాల చరిత్రలో స్ఫూర్తిదాయక ఘట్టంగా నిలిచి ంది. ఈ సందర్భంగా పాఠశాల పూర్వ విద్యార్థులు కలిసి రూ.30,000/-వ్యయంతో విద్యార్థులందరికీ స్పోర్ట్స్, డ్రెస్సులు అందజేయడం జరిగింది. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు డా. ఎర్ర హరికిషన్ పూర్వ విద్యార్థుల సేవా మనస్సును అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి వేగవంతమైన ప్రపంచంలో ప్రతి ఒక్కరు తమ జీవితంలో సుఖ సౌకర్యాల కోసం పరుగులు తీస్తున్నప్పటికీ, ఈ పాఠశాలలో జరిగిన పూర్వ విద్యార్థులు తమ మూలాలను మర్చిపోకుండా తమ పాఠశాల కోసం దాతృత్వం చూపడం, నిజమైన మానవత్వానికి నిదర్శనమని తెలిపారు. ఇవాళ పూర్వ విద్యార్థులు అందజేసిన ఈ స్పోర్ట్స్ డ్రెస్సులు కేవలం వస్త్రాలు కాదు, ఇవి ప్రేమ, అనుబంధం, పాఠశాల పట్ల ఉన్న గౌరవానికి ప్రతీకలు అని తెలిపారు. డాక్టర్ ఏపీ జె అబ్దుల్ కలాం జీవితం ఒక అద్భుత పాఠశాల, ఆయన ఒక చిన్న ఊరిలో నుంచి ప్రపంచ ప్రఖ్యాతి శాస్త్రవేత్తగా ఎదిగిన తీరు మనందరికీ గర్వ కారణమని తెలిపారు. సంకల్పం ఉంటే ఏ అడ్డంకి అడ్డురాదని పసునూరు పాఠశాల పూర్వ విద్యార్థులు కూడా అదే ఆలోచనతో ముందుకు వచ్చి తమ పాఠశాల విద్యార్థుల కోసం దాతృత్వం ప్రదర్శించడం ఒక గొప్ప శుభ సూచికమని తెలిపారు. అదేవిధంగా ఆయన పాఠశాల విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మీరు కూడా ఇలాంటి దాతల స్ఫూర్తిని అనుసరించి, చదువులో, క్రీడల్లో, సేవలో, ముందంజలో ఉండి, మీ విజయమే మీ పాఠశాల గౌరవమని కొనియాడారు. మీరు స్పోర్ట్స్ డ్రెస్సులు ధరించి ఆటల్లో పాల్గొంటున్నట్లే, భవిష్యత్తులో మీరు ఉన్నత స్థాయిలో పాల్గొని సమాజానికి మంచి పేరు తేవాలని సూచించారు. ఒక పాఠశాల అంటే కేవలం భవనం కాదు, అది మన చిన్నతనం, మన మొదటి కలలు, మనకు జీవన విలువలు నేర్పిన గౌరవ స్థానమని తెలిపారు. ఆ స్థలానికి తిరిగి వచ్చి సేవ చేయడం అంటే మన స్వప్నాలను సహకారం చేసిన నేలకు వందనం చేయడమే అని

ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు చూపిన ఏకతా భావం, ఈతరం నుంచి భవిష్యత్తు తరానికి వెళ్లే స్ఫూర్తిగా ఉందని అన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఆర్థిక సహాయం చేసిన దాతలు పొదిల వెంకన్న రూ.8750/- జటంగి అనిల్ రూ.5000/- నంద్యాల సత్యనారాయణ రూ.4000/- జేరిపోతుల సంతోష్ కుమార్ రూ.4000/- కొంపెల్లి శ్రీను రూ.3500/-వగిలి శెట్టి రామరత్నం రూ.2100/- ఈ కార్యక్ర మంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బత్తిని విష్ణుమూర్తి, ఉపాధ్యాయులు కె. సైదులు, జి. రాజు, కె. విజయలక్ష్మి, డి. వీరస్వామి, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

www.aakshitha.com People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY



# గాలెంక విజయ్ కుమార్ ఇందిర దంపతులకు డాక్టరేట్ అవార్డ్

**సమాజసేవే లక్ష్యంగా ముందుకు వెళ్తాం అంటున్న**

**డాక్టర్ విజయ్ కుమార్ ఇందిరా దంపతులు**



**నాంపల్లి, అక్షిత న్యూస్:** నల్గొండ జిల్లా నాంపల్లి మండల కేంద్రానికి చెందిన గాలెంక విజయ్ కుమార్ ఇందిర దంపతులకు విశిష్ట గౌరవం దక్కింది. వారు ఇరువురు సాధారణ జీవితం గడుపుతూ ఉన్న దాంట్లో పది మందికి పంచుతూ మహిళల అభివృద్ధి శ్రేయస్సు కోసం సేవలు చేస్తూ గాలెంక విజయ్ కుమార్ పత్రికా విలేకరిగా 25 సంవత్సరాలుగా సేవ చేస్తూ మునుగోడు నియోజకవర్గంలోని స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థిగా మూడుసార్లు పోటీ చేయడం ఉమ్మడి నల్లగొండ జిల్లా స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేయడం రాజకీయ విద్యా సామాజిక దైవ సేవ యువత కోసం వయోవృద్ధులకు వితంతువులకు చేయూత రైతులకు అవగాహన సదస్సులు రక్తదాన శిబిరాలు పల్స్ పోలియో మొక్కలు నాటే కార్య్రక్రమం రాత్రి బడులు నెహ్రూ యువ కేంద్రం ద్వారా సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తూ మండల స్థాయి అవార్డు జిల్లా స్థాయి అవార్డు రాష్ట్ర స్థాయి అవార్డు అందుకోవడం జరిగింది. అన్నారు పేద నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సాయం సేవ కార్యక్రమాలు నిర్వహిస్తూం అన్నారు విజయ్ కుమార్ ఇందిర ఇద్దరు దంపతులు విభిన్న రంగాల్లో సేవలు చేస్తూ అంచెలు అంచెలుగా జిల్లా రాష్ట్ర జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన సమాజ సేవకులు గాలెంక విజయ్ కుమార్ ఇందిర దంపతులను గుర్తించిన న్యూ ఢిల్లీలోని మ్యాజిక్ బుక్ ఆఫ్ రికార్డ్స్ యూనివర్సిటీ వారు విశిష్ట గౌరవ డాక్టరేట్ అవార్డ్ ను ప్రధానం చేశారు. న్యూఢిల్లీలోని ది క్యాస్టెల్ ఆఫ్ ఆర్ట్ థియేటర్ లో నిర్వహించిన గౌరవ డాక్టరేట్ అవార్డ్ ప్రధానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేశంలోని 18 రాష్ట్రాల నుంచి వివిధ రంగాల్లో ప్రతిభను కనబరిచిన వారికి అవార్డ్ లు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ డైరెక్టర్ సుస్మితా దేవ్ మాట్లాడుతూ ఈ రోజుల్లో సొంత లాభం తప్ప ఇతరులకు సేవ చేయాలనే వారు కనపడటం లేదన్నారు. ఒకవేళ కనిపించిన ఎవరో ఒకరు కానీ దానికి విరుద్ధంగా ఒకే కుటుంబంలోని (భార్య భర్త) దంపతులు ప్రజా శ్రేయస్సు లక్ష్యంగా ముందుకు వెళ్తూ నిస్వార్థ సేవకు నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తున్న తెలంగాణ రాష్ట్రం నల్గొండ జిల్లా నాంపల్లి మండలానికి చెందిన గాలెంక విజయ్ కుమార్ ఇందిర దంపతులను అభినం దించారు. రానున్న రోజుల్లో మరెన్నో కార్యక్రమాలు నిర్వహిస్తూ ఇంకా ముందుకు వెళ్తూ మరెన్నో అవార్డులు అందుకోవాలని వారు కోరారు. ఈ సందర్భంగా డాక్టర్ గాలెంక ఇందిర మాట్లాడుతూ స్త్రీ నిధి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలుగా మహిళా అభివృద్ధి కోసం మహిళా సంఘాల నుండి ఒక్కో సభ్యురాలు స్వశక్తితో ఎదగడం కుటుంబ అభివృద్ధి పిల్లలు చదువుకై కృషి చేస్తారన్నారు. మహిళలు వ్యాపారాలలో ముందుకు రావాలన్నారు. మహిళలు అభివృద్ధి చెందితే దేశ అభివృద్ధి చెందుతుందని గత 17 సంవత్సరాలుగా నిరంతరం సమాజ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ మహిళా సంఘాలను ఆర్థికంగా స్వాలంబన చెందేందుకు కృషి చేస్తూ అవగాహన సదస్సులు నిర్వహిస్తూ. ప్రజలకు ఎలాంటి కష్టం వచ్చినా నేనున్నానంటూ వారికి భరోసా కల్పిస్తున్నందుకు గాను 2023లో ఐకాన్ ఉమెన్ అవార్డును అందుకోవడం జరిగిందని అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి తెలంగాణ ఉత్తమ మహిళా అవార్డును అందించిం దని తన సేవలు గుర్తించిన నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి బెస్ట్ ఫర్ పర్ఫామెన్స్ అవార్డు అందజేసి అభినందించారన్నారు. గౌరవ డాక్టరేట్ అవార్డుతో మరింత బాధ్యత పెరిగిందన్నారు.

# ఆత్మీయ కలయికగా అలయ్ బలయ్

**పీఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అలయ్ బలయ్**

**పీఎస్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పైతర సాయికుమార్**





**మెదక్, అక్షిత బ్యూరో:** మునిపల్లి మండల పరిధిలోని పోల్కంపల్లి – ఖమ్మంపల్లి గ్రామాల శివారులో గల పీఎస్ఆర్ గార్డెన్‌లో ఆదివారం నాడు నిర్వహించిన అలయ్ బలయ్ కార్యక్రమాన్ని ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ హాజరై మాట్లాడారు. గత బీఆర్ ఎస్ ప్రభుత్వంలో ఈప్రాంతం అభివృద్ధి చెందిందన్నారు. కాని రెండేళ్ల కాంగ్రెస్ పాలన అన్ని వర్గాలకు అన్యాయం జరిగిందని, ఎన్నికల ముందు ఆరు గ్యారెంటీలు అంటూ ప్రజలకు ఇచ్చిన హామీలు అధికారంలోకి వచ్చిన ఆరు గ్యారంటీలు కాదు.. కదా గ్యారంటీ లేని పథకాలుగా మిగులుతున్నాయని ఆరోపించారు. దసరా పండుగ వస్తే మంత్రిగా ఉన్న దామోదర రాజనర్సింహ్మ కార్యకర్తలను ఒక సారైనా కలిశారా.. తాను మాత్రం కార్యకర్తలకు ఎల్లప్పుడు అందు బాటులో ఉంటున్నట్లు తెలిపారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు అభివృద్ధి పేరుతో రూ.50లక్షలు మంజూరు చేసి గ్రామాలను అభివృద్ధి చేయడం జరిగిందని గుర్తు చేశారు. ఇ ప్పుడు మంత్రిగా ఉండి అందోల్ ను అభివృద్ధి చేయడం లేదన్నారు. తెలంగాణ ప్రజలందరూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నమ్మే పరిస్థితిలో లేరని, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ ను గద్దె దించి కేసీఆర్ ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారని వివరించారు. అలాగే స్థానిక ఎన్నికల్లో పార్టీ నియమాలకు కట్టు బడి ఉండి పార్టీ బలోపేతానికి కృషి చేయడంతో పాటు పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీ తో గెలుపించాలని పిలుపునిచ్చారు. అందరు ఒకే వేదికపై ఉండేది ఒక్క అలయ్ బలయ్ కార్యక్రమం ఉంటుందన్నారు. పీఎస్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వరంలో గత 10ఏళ్లు నిర్వహించడం అభినందనీయమన్నారు.

**ప్రజా సేవకు అంకితం**

ప్రజలకు సేవ చేసేందుకు మేము ఎల్లప్పుడు అందుబాటులో ఉంటామని మునిపల్లి మాజీ జడ్పీటీసీ పైతర మీనాక్షి సాయికుమార్ అన్నారు తాము రాజకీయాల్లో ప్రజలకు సేవ చేసేందుకు వచ్చామని, అందుకే పీఎస్ ఆర్ ఫౌండేషన్ 2015లో ఏర్పాటు చేసి పలు సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. తాను జడ్పీటీసీగా ఉన్నప్పుడు అభివృద్ధి ఎలా ఉంటుందో చేసి చూపించాం. కాని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి గ్రామాలు అభివృద్ధికి నోచుకో వడం లేదన్నారు. కార్యక్రమంలో భాగంగా ముం దుగా దుర్గా భవాని మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి జమ్మి ఆకును ఒకరికొకరు పెట్టుకొని దసరా పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ రాష్ట్ర నాయకుడు నారాయణ, బీఆర్ ఎస్ పుల్కల్ మండల అధ్యక్షుడు విజయ్ కుమార్, బీఆర్ఎస్ పార్టీ మునిపల్లి మండల మాజీ సర్పంచులు శంకర్, శ్రీనివాస్, వెంకటేశం గౌడ్ శంకరయ్య గోపులారం బాగయ్య మక్త క్యాసా రం విట్టల్ పైతర మొగులయ్య మాజీ ఎంపీటీసీ మంద రాజశేఖర్, నాగేష్, పీఎస్ ఆర్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి తాటిపల్లి మల్లేశం, ఉపాధ్యక్షులు వనంపల్లి రాజ్ కుమార్ కల్లుగీత సంగం జిల్లా అధ్యక్షులు రమేష్ నాయకులు గడ్డం భాస్కర్, పరుశరాం గౌడ్, మౌలాన, మొగులయ్య, మేతరి మానయ్య, కలాల్ యాదయ్య గౌడ్, ఫారుక్ పటేల్ సిద్ది పవన్ మోహన్, ఇమ్రాన్ పటేల్, రాజు, జంషీద్, అంజన్న, శేఖర్, వెంకటేశం, దత్తు, నాగన్న, సిరాజోద్దీన్, శేఖర్, ఖుర్షిద్, సురేష్‌జి పి ఎస్ ఆర్ ఫౌండేషన్ కోఆర్డినేటర్స్ పెద్దలోడి రాజు సుధాకర్, మునిపల్లి నవీన్ మునిపల్లి బోయిని రాజేందర్ మల్ల రెడ్డి పేట రాజు గోపులారం కిరణ్ గొర్రె గట్టు కీర్తి పోల్కంపల్లి శ్రీకాంత్ అంతారం మోహన్ పెద్ద చలిమెడ శ్రీనివాస్ పిల్లోడి ధనరాజ్ గార్లపల్లి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాద బాధితుల సహాయార్థం రక్తదాన శిబిరం

**24వ సారి రక్తదానం చేసిన జూపాక రత్న ప్రణయ్**




**వరంగల్, అక్షిత బ్యూరో:** సేవ వెల్ఫేర్ సొసైటీ ఏడవ వార్షికోత్సవము భారత మాజీ రాష్ట్రపతి డా.ఎపిజె.అబ్దుల్ కలాం 94వ జయంతి సందర్భంగా అకాడమిక్ హాల్ ఎంజియం హాస్పిటల్ లో రక్తదాన శిభిరం కార్యక్రమాన్ని నిర్వహించినట్లు సంస్థ వ్యవస్థాపకుడు జూపాక రత్న ప్రణయ్ తెలిపారు. ఎంజియం బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాంబాబు మాట్లాడుతూ అత్యవసర సమయంలో ప్రాణాపాయ స్థితిలో ఉన్న క్షతగాత్రులకు సరైన సమయంలో రక్తం అందక చనిపోతున్నారని అటువంటి వారి కొరకు రక్తదానం చేయడంలో చాలా మంది రక్తదానం చేయడానికి యువకులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. పేద ప్రజలకు పెద్ద దిక్కుగా ఉండే ఎంజియం హాస్పిటల్లో వైద్యం కొరకు వచ్చే అనేక రోగుల కొరకు ప్రతి సంవత్సరం నాలుగు సార్లు రక్తదాన శిభిరం కార్యక్రమాలు నిర్వహిస్తున్న సేవ వెల్ఫేర్ సొసైటీ సభ్యులందరిని అభినందించినారు. రక్తదానం చేసిన 23 మంది రక్తదాతలకు ప్రశంసా పత్రాన్ని అందించినారు. కార్యక్రమంలో సేవ వెల్ఫేర్ సొసైటీ ప్రధాన కార్యదర్శి అయిత ఉషాభాస్కర్, కోశాధికారి దూలం సందీప్, అల్లం నాగరాజా రెడ్డి, సుకుమార్ చంద్ర, ప్రవీణ్, స్వామిదాస్, హరీష్, అనోద్, బ్లడ్ బ్యాంక్ మేల్ నర్స్ సతీష్, టెక్నిషియన్లు శ్రీనివాస్, సమీర్ తదితరులు పాల్గొన్నారు..

# ఉపాధి పనుల గుర్తింపు పై గ్రామసభలు



**నడిగూడెం, అక్షిత న్యూస్:** ఉపాధి కూలీలకు వంద రోజుల పని దినాలను కలిపించేందుకు ప్రణాళిక బద్ధంగా గ్రామాలలో పనులను గుర్తించాలని ఎంపీడీవో మల్సూర్ నాయక్ తెలిపారు. బుధవారం నడిగూడెం మండల వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలలో 2025–26 ఆర్థిక సంవత్సరానికి గ్రామాల్లో చేపట్టే ఉపాధి పనులపై గ్రామ సభ నిర్వహించారు. నడిగూడెం గ్రామ పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి ఎలక ఉమారాణి అధ్యక్షతన నిర్వహించిన గ్రామ సభలో ఎంపీడీవో పాల్గొని మాట్లాడారు. గ్రామ సభలో టి ఏ అంజిరెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ పద్మ, నాయకులు దున్నా శ్రీనివాస్, దున్నా లింగయ్య, మిడిసిన మెట్ల శేఖర్, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్ల పై సమీక్ష నిర్వహించిన మంత్రులు



**వరంగల్, అక్షిత బ్యూరో:** రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి బుధవారం హైదరాబాద్ నుంచి వానాకాలం ధాన్యం కొనుగోళ్లపై రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. రామకృష్ణారావు, ఇతర రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్షించిన సమావేశంలో వరంగల్ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, అధికిరులు పాల్గొన్నారు.

## కష్టపడితేనే ... ఫలితం

### పార్టీ పటిష్టతకు కృషి చేస్తే పదవులు

### అబ్దుల్‌ను సత్కరించిన కడియం



**జగిత్యాల, అక్షిత ప్రతినిధి :** కష్టపడితేనే ఫలితం సాధ్యమని మాజీ మంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. పార్టీ పటిష్టతకు అంకిత భావంతో పనిచేస్తే పదవులు లభిస్తాయన్నారు. జనగామ జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవి ఎన్నికల ప్రక్రియ ఇంచార్జిగా నియమితులైన అబ్దుల్ ను శాలువా కప్పి సత్కరించారు.ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం చేపడుతున్న పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. శ్రీజన్ అభియాన్ కార్యక్రమం జరిగింది. కార్యకర్తలు, నాయకుల సమిష్టి కృషితోనే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధ్యమని కడియం అన్నారు.

## అంగన్వాడీల సేవలను సద్వినియోగం చేసుకోవాలి ఎమ్మెల్యే మందుల సామేలు




**అడ్డగూడూరు, అక్షిత ప్రతినిధి:** అంగన్వాడీల ద్వారా ప్రభుత్వం అందజేస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. బుధవారం అడ్డగూడూరు మండల కేంద్రంలో రైతు వేదికలో నిర్వహించిన పోషణ మాసం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అంగన్వాడి కేంద్రంలో ప్రభుత్వం అందజేస్తున్న పౌష్టికాహారాలను సద్వినియోగం చేసుకోవాలని గర్భిణీ స్త్రీలకు, చిన్న పిల్లల తల్లులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిడిఓ జ్యోష్ణ, అంగన్వాడి సూపర్వైజర్ మధురమ్మ, ఎంపీడీవో శంకరయ్య, వైద్యాధికారి భార్గవి, మోత్కూర్ మార్కెట్ చైర్మన్ నూనె ముంతల విమల, సింగిల్ విండో చైర్మన్ కొప్పుల నిరంజన్ రెడ్డి, అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## మెప్మా ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు

# కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే



**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:** తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధి మాలిపురం లో మెప్మా వారి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం తుంగ తుర్తి శాసనసభ్యులు మందుల సామేలు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు పండించిన పంటను ఒక్క క్వింటకు 2389 రూపాయల చొప్పున ప్రతి గింజ రాష్ట్ర ప్రజా పాలన గవర్నమెంట్ కొనుగోలు చేస్తూది. వరి ధాన్యం సన్నగింజలకు క్వింటా కు 500 రూపాయలు బోనస్ చెల్లిస్తుంది అని అన్నారు . రైతులు దళారుల చేతిలో మోసపోవద్దని అన్నారు. రైతులు నాణ్యత ప్రమాణాలతో కూడిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి సహకరించాలని అన్నారు. రైతులు వారి కళ్ళంలోనే ధాన్యాన్ని ఆరబెట్టి ఎలాంటి తాలు, తరుగు లేకుండా కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన ముఖ్య మంత్రి ప్రకటించిన మద్దతు ధరను రైతులు అందరూ పొందాలని కోరారు. వర్ష సూచన ఉన్నందున ప్రతిరోజు ధాన్యంపై తార్పాలిన్ కవర్ లు కప్పి ఉంచాలని తెలిపారు. వరి ధాన్యాన్ని తగినంత తేమ శాతం వచ్చిన తర్వాతనే ధాన్యాన్ని మెప్మా కేంద్ర నిర్వాహకులు కొనుగోలు చేయడం జరుగుతుంది అన్నారు. తేమ ఎక్కువగా లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని నిర్వాహకులకు సూచించారు. ఇష్టానుసారం తో వరి ధాన్యాన్ని తూకం కాంటాలు వేసి ధాన్యం తాలు, తేమ ఉన్నదని రైతులకు ఇబ్బంది కలిగించవద్దని కొనుగోలు కేంద్ర నిర్వాహకులకు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్పర్సన్ ఎల్సోజు చామంతి నరేష్, మండల తహసిల్దార్ హరిప్రసాద్, మున్సిపాలిటీ కమిషనర్ మున్వర్ అలీ, మండల పరిషత్ ఎం పీ ఓ భీమ్ సింగ్ నాయక్, మండల పార్టీ అధ్యక్షులు ఎల్సోజు నరేష్, మున్సిపాలిటీ మాజీ చైర్ పర్సన్ చాగంటి అనసూయ రాములు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావతు జుమ్మిలాల్ నాయక్, జిల్లా నాయకులు కందుకూరి అంబేద్కర్,వార్డు ఇన్చార్జి చింతకాయల సుధాకర్, వంగాల దానయ్య, జంపాల బిక్షం, గిలకత్తుల రాము గౌడ్, కేసిడి యాదవ రెడ్డి, సంకేపల్లి రఘునందన్ రెడ్డి, కుదురుపాక రాములు, యాకన్న, మద్దూరి రవి, చింతకాయల విరసొమ్ములు, చెరకు రాములు,మెప్మా కేంద్రం నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా ముగిసిన ఉచిత శిశు హృదయ (పెడియాట్రిక్ కార్డియాక్) స్క్రీనింగ్ శిబిరం

### ఐఏపి అధ్యక్షులు డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** చిన్న పిల్లల్లో గుండె సంబంధిత సమస్యలు రోజురోజుకి పెరుగుతున్నాయి. అందుకని ఏఐజి హాస్పిటల్స్ బంజారా హిల్స్ హైదరాబాద్ వారి సహకారంతో ఇండియన్ అసోసియేషన్ పెడియాట్రిక్ ఖమ్మం వారి ఆధ్వర్యంలో ఉచిత శిశు హృదయ (పెడియాట్రిక్ కార్డియాక్) స్క్రీనింగ్ శిబిరం ఐఎంఏ హాల్లో ఏర్పాటు చేశామని నిర్వాహకులు తెలిపారు. జననానికి సంబంధిత హృదయ సమస్యలు హృదయ స్పందనలో తేడాలు హృదయంలో రంధ్రాలు శ్వాస సమస్యలు శ్వాసనాళ ఇన్ఫెక్షన్లు ఉన్న పిల్లలు ఏడుస్తున్నప్పుడు చర్మం నీలిరంగు అవడం వంటివి పై ఉచిత 2డి ఏకో కో స్క్రీనింగ్ చేయించుకోవడానికి వచ్చిన పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. పుట్టినప్పుడు తీవ్రమైన గుండె సమస్యలు ఉన్న శిశువులకు వెంటనే శస్త్రచికిత్స చేయించుకోవడం అలాగే గతంలో శస్త్రచికిత్స జరిగిన పిల్లలకు అవసరమైన సలహా సూచనలు అందించారు. ప్రతి బిడ్డకీ ఆరోగ్యకరమైన హృదయ స్పందన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో హెచ్ఓడి సీనియర్ కన్సల్టెంట్ పీడియాట్రిక్ కార్డియాక్ సర్జన్ డాక్టర్ చిన్నస్వామి రెడ్డి కన్సల్టెంట్ పీడియాట్రిక్ కార్డియాక్ డాక్టర్ దసన్న లింగ స్వామి ఇండియన్ అసోసియేషన్ పెడియాట్రిక్ అధ్యక్షులు డాక్టర్ కె ప్రదీప్ కుమార్ సెక్రెటరీ డాక్టర్ ఎ భారత కుమార్ ట్రెజరర్ డాక్టర్ సాయి భార్గవ లు పాల్గొన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ రాకుండా బీజేపీ అడ్డుపడటం తగదు.

### పార్లమెంటులో బీసీలకు 42 శాతం

### రిజర్వేషన్ ఇస్తున్నట్లుగా వెంటనే చట్టాన్ని చేయాలి

### సిపిఐ డిమాండ్




**గరిడేపల్లి అక్షిత ప్రతినిధి** రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చే విధంగా జీవోను తీసుకొచ్చి షెడ్యూల్ను ప్రకటించినా, కేందలో అధికారం లో వున్న బీజేపీ ప్రభుత్వం ఆమోదించనందున స్థానిక సంస్థల ఎన్నికల ఆగిపోయినాయని, కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తున్నట్లుగా చట్టం తీసుకొచ్చి బీసీలకు న్యాయం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు బీసీ హక్కుల సాధన సమితి మరియు సిపిఐ పార్టీలు ఇచ్చిన పిలుపులో భాగంగా ఈరోజు గరిడేపల్లి మండల తహసిల్దార్ కార్యాలయం ముందు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేసి అనంతరం తహసిల్దార్ బండ కవిత కి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రము లో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కేవలం మతతత్వ రాజకీయాలను అనుసరిస్తూ, అగ్రవర్ణాలకే పెద్ద పీట వేస్తూ, బీసీలను విస్మరిస్తోందని ఆయన అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించినా, కేంద్ర ప్రభుత్వం వల్ల ఆగిపోయిందని కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం చట్టాన్ని చేసి బీసీలు కూడా ప్రజా ప్రతినిధులుగా ఎన్నికయ్యే అవకాశం కల్పించాలని ఆయన కోరారు.బీసీలను ఇంకెన్నాళ్లు వెనకబడ వెనకబడేస్తారని వారిని కూడా రాజకీయంగా ఎదిగే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య, ప్రధాని సైదులు,చిక్కుల్ల సైదులు, పోకల ఆంజనేయులు,అంబటి వెంకట్రెడ్డి,అంబటి గోవిందరెడ్డి,జొన్నలగడ్డ వెంకటేశ్వర్లు, మంగళపల్లి ఎంకన్న తదితరులు పాల్గొన్నారు